

# సరోజ

అలూరి అమ్మాజీ

"అందరితో మాట్లాడాలని అనుకుంటాను. కలసి మెలసి వుండాలని అనుకుంటాను. కానీ అలా చెయ్యలేను— ఎందుకో తెలియదు. నలుగురితో కలసి వుండలేనని పిస్తుంది. కానీ యితరులు కలసి హాయిగా నవ్వుతూ కబుర్లాడుతుంటే సహించలేను— అదే నా [illegible] హీనత"

ఈ మాటలు వింటూ ఆ మాటలంటున్న అమ్మాయిని కళ్లప్పగించి చూస్తున్నాను. దీనికి జవాబేమి చెప్పాలి అన్న సందేహం వచ్చింది. యేమీ అనలేక నవ్వి వూరుకున్నాను.

"అన్నట్లు నీకు పుస్తకాలు చదవడం అంటే యిష్టమేనా పార్వతీ" అని అడిగింది సరోజ. నేను జవాబు చెప్పేంతలోపల నాన్నగారు పిలిచారు "వస్తాను" అని చెప్పి మా యింటికేసి నడిచాను.

"ఎక్కడికి కెళ్లావమ్మా"

"మనింట్లో అద్దె కొచ్చారే వాళ్ళ దగ్గరికి కెళ్లాను నాన్నా. యివ్వాళ యింత ఆలస్యం అయిందేం?"

"ఈరోజు కొంచెం పనెక్కువగా వుండి ఆలస్యమయిందమ్మా. అన్నట్లు జనార్దనంగారి అమ్మాయి పేరేంటి?

"సరోజ"

"స్నేహం కలిసిందా? నీ వయస్సే వున్నట్టుంది ఆ అమ్మాయికి"

"ఆ..." అంటూ లోపలి కెళ్లాను నాన్నగారికి టిఫిన్ యివ్వడానికి.

టిఫిన్ తీసుకున్న తరువాత కాస్సేపుండి నాన్నగారు షికారెళ్లారు. సరోజ గురించి ఆలోచిస్తూ కూర్చున్నా. సరోజ వాళ్లు అంటే సరోజ— సరోజ నాన్న గారు మా యింట్లోకి అద్దెకొచ్చి రెండు రోజులైంది. సరోజకు నా వయసే అనుకుంటా. నాకంటే అందంగా వుంటుంది. ఒట్టిగా కాదు చాలా అందంగా వుంటుంది. ఎలాటి వారినైనా యిట్టే ఆకర్షించగల వామె కళ్ళు. ఈ రెండు రోజుల్లో చూస్తే ఆమెకు ఎక్కువగా మాట్లాడ్డం అలవాటు లేనట్టుంది— ఏదో ముభావంగా జవాబులు చెబుతుంది ఒక్కోసారి. కలుపుగోలుతనం లేదనిపించింది. లేకపోతే తన వయసు పిల్ల ఆయింట్లో వుందని తెలిసీ అలా ముభావంగా వున్న వాళ్లను తనిప్పుడే చూస్తోంది. నేనే మరింత నాగి తనను విసిగించానేమో ఈ రెండు రోజుల్లో......... యిలా ఆలోచిస్తూ వుంటే నిద్ర ముంచుకు వచ్చింది. మగతగా కన్ను మూశాను.

"పార్వతీ" నాన్న వసారాలో నుండి పెట్టిన కేక వినపడింది.

"వస్తున్నా" అంటూ బయటకు వచ్చాను. సరోజ వచ్చింది చేతిలో ఓ గిన్నెతో.

"రా సరోజా" అంటూ ఆహ్వానించాను.

"యివ్వాళ కొత్తరకం కూర చేశాను పార్వతీ" అంటూ తను తెచ్చిన గిన్నె టేబిల్ మీద పెట్టింది.

'చాలా థాంక్స్" అన్నాను.

'ఆ అందులో యేవుందీ' నవ్వింది సరోజ.

అబ్బ సరోజ నవ్వితే యెంత బావుందీ. ఇవ్వాళ ప్రొద్దుటనుంచి బాగా మాట్లాడినా ముభావంగా వుంటుందని యెలా అనుకున్నాను అనిపించిందా క్షణంలో.

"ఇక వస్తాను" అంటూ లేచింది గుమ్మందాకా వెళ్లాను కూడా.

కొత్తవారిని చూస్తూనే— మొట్ట మొదటి చూపులోనే వారి గురించి కొన్ని అభిప్రాయాలు ఏర్పరుచుకోవడం— కొన్ని సమయాల్లో వారి గురించి ఆలోచించడం— సహజం— కానీ వారంతా మన మనుకున్నట్లే వుంటారనీ అనుకోవడం పొరబాటని యిప్పుడు తెలిసొచ్చింది. లేకపోతే అంత బాగా మాట్లాడుతున్న సరోజను గురించి నేనెందుకలా ఆలోచించాను?

యేమిటో మంచి సరోజ దొరికింది తనకు. దినమంతా ఆలోచనలతో వరిపోతుంది.... అనుకుంటూ లోనికెళ్లాను.

* * *

ఆరోజు లలిత మాయింటి కొచ్చింది. యిద్దరూ మాట్లాడుతూ కూర్చున్నాం. మాటల సందర్భంలో లలిత అడిగింది. "మీ యింట్లో కెవరో అద్దె కొచ్చారల్లే వుందే ఆని.

"అవును— సరోజ అని వో అమ్మాయుంది పరిచయం చెయ్యనా?" అన్నాను.

"అవస్యం" అంది లలిత నవ్వుతూ.

లలిత నేను కలిసి ఒకే కాలేజీలో బి. ఎ. చదివాము. లలితకి వాగుడుపిట్ట అని పేరు కాలేజీలో. క్షణంసేపు కూడా మాటాకుండా వూరికే కూర్చోదేమోవని అన్పిస్తుంది. లలిత అంటే నాకు చాలా యిష్టం. తను చాలా ఫ్రాంక్. యేమైనావుంటే ముఖాన్నే అంటుంది గానీ వెనుకొక మాటా ముందొక మాటా అనే రకం కాదు.

'సరోజా' సరోజను పిలిచాను.

"రా పార్వతీ" ఆహ్వానించింది.

"నా స్నేహితురా లొచ్చింది. మా యింటికి పోదాం సరోజా" అన్నాను.

"వస్తున్నా" నంటూ నిముషంలో వచ్చింది.

యిద్దరం యిల్లు చేరుకున్నాం.

"ఈమె లలిత, నాకు బి. ఎ. లో క్లాసుమేట్", "ఈమె సరోజ" అంటూ ఒకరినొకరికి పరిచయం చేశాను వారిద్దరూ కబుర్లలో పడ్డారు. టిఫిన్ తీసుకున్న తరువాత కాస్సేపుండి లలిత వెళ్లి పోయింది. సరోజ కూడా వెళ్లి పోయింది.

ఒంటరి తనం మిగిలింది నాకు సరోజను గురించి ఆలోచించడాన్కి. యివ్వాళ లలితతో నాతో చక్కగా మాట్లాడింది సరోజ. మరి ఆరోజు "నలుగురితో కలవలేను. వారు ఆనందంగా వుంటే చూడలేను" అందేమిటి...... యేవిటి ఈ మనిషి తత్వం. అర్థం గాకుండా వుంది. నాకెందుకో తన మనస్సుకు స్థిరత్వం లేదని పించింది. ఒక్కొక్కసారి ఒక్కొక్కలాగా వుంటుంది. మాటాడితే చక్కగా మాటాడుతుంది. లేకపోతే మూతి ముడుచుకు కూర్చోవడం...... యిలాగే వద్దనుకున్నా సరోజ గురించే ఆలోచిస్తూ కూర్చుండి పోయాను.

* * *

సరోజా వాళ్లు వచ్చి నెల రోజులైంది. ఆరోజు నేను తలంటి పోసుకుని జుట్టు ఆరబెట్టుకుంటున్నాను యెండలో. సరోజ వచ్చింది. రాగానే—

"పార్వతీ... నాకొక్క సహాయం చెయ్యాలి. యేమనుకోకపోతే అడుగుతా నంది"

"అనుకోవడమేమిటి చెప్పు సరోజా"

"మానాన్నగా రివ్వాళ వాళ్ల ఆఫీసులో పనిచేసే 'మూర్తి' అన్న అబ్బాయిని భోజనానికి పిలిచారట, వంట చేయడం యెంతటికీ తెమలడం లేదు. కొంచెం సహాయం చేస్తావా?"

'తప్పకుండా'

యెలాగో వోలాగు మూర్తి గారు యింటికి వచ్చేసరికి అన్నీ సర్ది పెట్టేసి వంట పూర్తిచేసి కూర్చున్నాం.

జనార్దనం గారూ— మూర్తిగారూ భోజనానికి కూర్చున్నారు. వడ్డెనలో కూడా సహాయ పడ్డాను. మా యిద్దరిని మూర్తిగారికి పరిచయం చేశారు. మూర్తి చాలా బాగా మాటాడే మనిషి— భలే నవ్విస్తుంటాడు తన ఛలోక్తులతో. ఆయన యేమైనా అనటం నేను నవ్వటం ఒకసారి మూర్తి యేదో జోక్ కట్‌చేస్తే గట్టిగా నవ్వాను నేను— సరోజ ఒకలా యిబ్బందిగా మోహం పెట్టి అక్కడ నుండి లేచిపోయింది. ఇక నవ్వడంమానేసి 'యిదేమిరా భగవంతుడా' అనుకొని వారి దగ్గర సెలవు పుచ్చుకొని యిల్లుచేరాను.

* * *

మరునటి రోజు ప్రొద్దున లేచినప్పటి నుండి ఒళ్లంతా నొప్పులుగా వుంది. కళ్లు మంటలు. అందుకని అలాగే పడుకున్నాను. నాన్నగారు జ్వరం వస్తుందేమోనని గాబరా పడుతున్నారు.

"డాక్టర్ను తీసుకు వస్తాను పార్వతీ"

"ఒద్దు నాన్నా. ఒళ్లు నొప్పులేగా అదే తగ్గిపోతుంది" అన్నాను.

కాదు కూడదు అని డాక్టర్ని తీసుకు వచ్చారు. జ్వరం లేదూ, పాడూలేదూ అంటే వింటేనా. డాక్టరు నాన్నగారి గాబరాను చూసి నవ్వుకుంటూ "యేమీ లేదండీ.... మందు పంపుతాను" అని వెళ్లి పోయాడు.

ఆఫీసుకు సెలవు పెడ్తానంటున్న నాన్నగారిని వద్దని బలవంతము జేసి పంపించాను. అసలు నాకేమైందని ఆయన అంత గాబరా పడ్తారు. నాన్న ఆఫీసు కెళ్లాక బాగా నిద్రపట్టింది నాకు. చాలా మట్టుకు తగ్గాయి నొప్పులన్నీ కానీ నీరసంగా వుంది. లేచి ముఖం కడుక్కుని చీర మార్చుకొని వచ్చి పేపర్ చూస్తూ కూర్చున్నాను. టైము 2 గం. అయింది. ఎండ నిప్పులు చెరగుతోంది. సరోజ టక్కు టక్కుమని హైహీల్సు చప్పుడుతో వచ్చింది.

"పార్వతీ యివ్వాళ సాగర్‌లో మంచి పిక్చరు. పోదాం తొందరగా రెడీ అవు." అంది తనమాటకు తిరుగు లేదన్నట్లుగా.

"లేదు సరోజా. నేనిప్పుడు రాలేను తలనొప్పిగా వుంది" అన్నాను.

సరోజ ముఖం బాగా ఎర్రబడింది. "అవును నీకు మూర్తిలాగా నవ్విస్తూ వుంటే యెంతసేపైనా నవ్వుతూ కూర్చుంటావు గానీ నాతో పిక్చర్‌కు రావడానికి మాత్రం తలనొప్పి. నా పిచ్చిగాని మాలాటి వాళ్లతో ఎందుకొస్తావు. లలితలాటి వాళ్లను వెనకేసుకుని మీ బాయ్‌ఫ్రెండ్సుతో పోతావు గానీ........"

"సరోజా" గట్టిగా అరిచాను.

కోపంతో ఒళ్లంతా వుడికిపోతోంది, నేను అసలే నీరసంగా చికాగ్గా వున్నానేమో ఈ మాటలకు తట్టుకోలేక పోయాను.

"అవును నేను మూర్తిలాటి వాళ్లతోనే మాటాడుతాను. లలితని వెనకేసుకొని బాయ్‌ఫ్రెండ్సుతో పిక్చర్లకి వెడతాను. చెప్పు యే రోజు చూశావు నన్ను అలాపోవటం. ఛీ... ఫో.. ముందిక్కడ నుండి....." ఇంకా యేమన్నానో యేమో గానీ ఒళ్లుమీద తెలివిలేకుండా తిట్టేశాను.

సరోజ వెళ్లిపోయింది గొణుగుతూ.

పడకమీదపడి భోరున యేడ్చాను.

"చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకున్న నన్ను......తల్లి ప్రేమ అంటే యేమిటో యెరుగని నన్ను..... యెందుకలా అన్నావు సరోజా. నాలో నేనే గొణుక్కున్నాను సరోజతో చెప్పలేక. అమ్మలేని లోటు గుర్తుకువచ్చి మనస్సంతా అల్లకల్లోలమైంది. యేడ్చి యేడ్చి నీరసంగా పడుకున్నాను.

సాయంకాలం _ నాన్న ఆఫీసునుండి

వస్తూనే "ఎలా ఉందమ్మా" అని అడిగారు.

"తగ్గిపోయింది నాన్నా" అన్నాను.

అమ్మ పోయినప్పటినుండి కంటికిరెప్పలా కాపాడిన నాన్న నన్ను గురించి యెంత బాధ పడ్తారో తల్చుకొంటే మధ్యాహ్నం సరోజ అన్నమాటలు గుర్తువచ్చాయి. అబ్బ, సరోజ యెందు కలా అంది? అంత నీచ భావం ఉందా ఆమెలో. మూర్తితో ఒక్క రోజు అందులో ఒక్క గంట మాటాడిన దానికే నాకూ మూర్తికి సంబంధం అంట గట్టిన సరోజను మ్రింగేద్దామన్నంత కోపం వచ్చింది. సాటి ఆడదాన్ని ఆమాత్రం అర్థం చేసుకోలేదా? లలితతోటి పిక్చర్‌కు వెడతానంది తనో రోజు. సరోజ అడిగితే యెవరెవరు వెడతారని తనే చెప్పినట్టు గుర్తు. లలిత, వాళ్ళబావ నేను వెళ్ళామని. అవును అందులో తప్పేముంది. లలితా తన బావా రేపో, యెల్లుండో పెళ్ళిచేసుకో బోయేవాళ్ళు! అతన్ని నా బోయ్ ఫ్రెండ్ అనటానికి సరోజ కెంత ధైర్యం. యిదంతా చూస్తే సరోజ నిజంగా నలుగు రితో కలపలేదు....వాళ్ళు హాయిగావుంటే చూడలేదు—ఇది నిజం అనిపించింది.

అలాగే నాలుగైదు రోజులైపోయాయి. నేను సరోజతో మాటాడలేదు. తను నాతో మాటాడలేదు.

ఒకరోజు లలితొచ్చింది. లలితతో అంతా చెప్పి భోరున యేడ్చాను. లలితమాత్రం "ఛ పూరుకో పార్వతీ.....యేదో అది నోటి కొచ్చిందల్లా వాగితే దానికే యింత బాధ పడాలా. తను అన్నంతమాత్రాన మా బావ నిన్ను పెళ్ళి చేసుకోడులే. అసలు నేను వదుల్తానా! అంటే నాకు నవ్వొచ్చింది. లలిత మాటలు విన్నాక నాక్కూడా అని పించింది నే నెందుకంత బాధపడాలి. ఏమో యింతవరకు మా నాన్నగానీ మా అన్నయ్య రఘుగానీ యెవ్వరూ నన్నొకమాట అన లేదు వారు అనగా లేంది సరోజ మాట ల్నేమిటి పట్టించుకోవడం. నే నింత వరకు యెవరితోనూ మాట లాడడం మాన లేదు నా జీవితంలో. అందుకనే బాధే సింది.

సాయంకాలం నాన్న ఆఫీసునుండి వస్తూనే రఘు అన్నయ్య వస్తున్నాడనీ, కూడా యెవరో ఫ్రెండ్ కూడా వస్తున్నాడనీ కొన్ని రోజు లిక్కడే వుంటాడనీ అతనికి ముందు వరండాలోని గది ఖాళీచేసి పెట్ట మనీ రాశాడని చెప్పారు. నాకు చాలాఆనంద మైంది. యెల్లుండి వస్తారట. రేపు ఖాళీ చెయ్యొచ్చు అనుకున్నాను.

మరుసటి రోజు అన్నయ్య ఫ్రెండ్ కోసమని రూము ఖాళీ చేస్తుండగా సరోజ వచ్చింది. "యేమి చేస్తున్నావు పార్వతీ" అంటూ. ఆశ్చర్య పోయాను. ఆరోజుకు మేము మాటాడ్డం మానేసి సరిగ్గా వారం రోజులైంది. తనంతకు తానై యేమీ జరుగనట్టే ఎంత తీయగా మాటాడుతోంది... క్షమాపణ చెప్పుకోవ డానికి కాబోలు వచ్చింది అనుకున్నాను. కానీ నాభావాలేమీ బయట కనపడనీయ కుండా వో కుర్చీ ముందుకు లాగి, "కూర్చో సరోజా. మా అన్నయ్య రేపు వస్తున్నాడు. అందుకని రూం ఖాళీ చేస్తున్నా" అన్నాను.

"మీ అన్నయ్య పేరేమిటి?" ప్రశ్నిం చింది సరోజ.

'రఘు' అన్నాను.

కాస్సేపు కూర్చుంది. "యిక వస్తా, పనుంది" అంటూ వెళ్ళి పోయింది. నాకు ఒళ్ళు మండింది. క్షమాపణ చెప్పుకోవడానికి వచ్చింది అనుకున్నా. తనకేం చక్కగా అనే మాటలు నాలుగూ అంటించి వెళ్ళిందారోజు. నేనెంత బాధ పడ్డానో తనకేం తెలుసు... అసలెందుకు వచ్చినట్టు యిప్పుడు? యేమిటో ఈ మనిషి తత్వం.... అనుకుంటూ పని చేసుకో సాగాను. ఆలోచనలు అన్నయ్య మీదికి మళ్ళాయి. అన్నయ్య రఘు బి. యి. ఫైనల్ రాసి వస్తున్నాడు. అప్పుడే మూడు నెలలవుతూంది అన్నయ్యను చూసి. అబ్బ రేపు వచ్చేస్తున్నాడు. చక్కగా యెన్నో కథల పుస్తకాలు తెస్తాడు. అన్నయ్యకి నేనంటే యెంత యిష్టమనీ..... నా ఆలోచనలకి నాకే నవ్వు వచ్చింది. వున్నట్టుండి యింకొకటి తట్టింది. కథల్లో లాగా రఘు అన్నయ్య అమాంతంగా అందంగా వుందనుకొని సరోజను ప్రేమించెయ్యడు గదా....యెమో మగాళ్ళ నిట్టే ఆకర్షించగల అందం వుంది సరోజలో.. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారు. అలాగే అయిపోదు గదా. ఎలా గైనా యిలాటి దేదీ జరుగనివ్వకూడదు తను. అమ్మలేని నన్ను ఆదరంగా చూచు కునే వదిన కావాలి. నాకు సరోజ వద్దు భగవాన్..... యేడుపొచ్చింది నాకు.

అన్నయ్య రానే వచ్చాడు... 'పారూ' అంటూ.

'అన్నయ్యా' పరుగెత్తాను దగ్గరికి

"అమ్మో ... పడతావు జాగ్రత్త" అన్నాడు అన్నయ్య నవ్వుతూ.

సామానంతా లోపల పెట్టించారు అన్నయ్య తన స్నేహితుడు మధూని పరిచయం చేశాడు నాకు. మధు యెక్కు వగా మాట్లాడడు. పరిచయం చేశాడు గగా యేమీ మాట్లాడకపోతే బాగుండ దన్నట్టు నాలుగు ముక్కలు మాటాడా డంతే.

ఆదినం సాయంత్రం నేను, అన్నయ్య, మధు కూర్చుని టీ తీసుకుంటుంటే సరోజ వచ్చింది.

'రా సరోజా' అన్నయ్య, మధూ ఒక్క సారే పైకెత్తి చూశారు నేనన్న మాటకి. లోపలికి తీసి కెళ్ళాను. కానీ నాకు భయంగా వుంది. సరోజను చూసి అన్నయ్య యేమనుకున్నాడో యేమో.

"మీ అన్నయ్యకీ నీకూ చాలా పోలిక లున్నాయి. ఇంకొకతను యెవరూ" అందిసరోజ.

"అన్నయ్య ఫ్రెండ్ మధు" అన్నాను.

యివ్వాళ నేను షాపింగ్ వెళ్ళాలను కుంటున్నాను. నీకు వీలుంటే వస్తా వేమోనని......" అంది నసుగుతూ.

నేను రానంటే మరలా రామాయణ మౌతుందేమో ననుకుని చటుక్కున ఒప్పుకున్నాను.

మేము షాపింగ్‌కి వెళ్ళి తిరుగొచ్చేసరికి 8 గం. లయింది. నాన్న అన్నయ్య అందరూ నాకోసం కాచుక్కూర్చున్నారు.

భోజనాలు కాగానే కాస్సేపు మాటాడాం అందరూ. నిద్రవస్తోందని పక్కమీద చేరాను.

కాస్సే పటూయిటూ దొర్లేసరికి నాగది తలుపు త్రోసిన చప్పుడైంది. ఎవరా అని చూశాను.... అన్నయ్య.

"రా అన్నయ్యా" అన్నాను.

"యేమిటి పారూ నీకూ నిద్ర పట్టడం లేదా?" అని అడిగాడు.

నవ్వి వూరుకున్నాను.

అన్నయ్య వచ్చి నామంచం మీద కూర్చు న్నాడు. కాలేజీ విషయాలు చెప్తూ పోయాడు నాతో. అవి ఐన తరువాత "సాయంత్రం వచ్చిన అమ్మాయి ఎవరే పారూ" అన్నాడు....అడిగాడూ అనుకున్నా.

"మన యింట్లో అద్దె కొచ్చారన్నయ్యా పేరు సరోజ"

"వాళ్ళ నాన్నగారి పేరేమిటి"

"జనార్ధనం" యివన్నీ యెందుకో.

"వాళ్ళు మన కులం గాదు!" అడగక

(49 వ పేజీ చూడండి)

# సరోజ

(12 వ పేజీ తరువాయి)

పోయినా పరవాలేదు చెప్పేద్దామనిపించి అనేశాను.

"యే కులమైతే యేంలే. యేం చదువు కుంది?" అన్నాడు నవ్వుతూ.

ఐతే ఈయనగారికి యేకులమైనా పర్వాలేదన్న మాట. సరోజను పెళ్లి చేసుకోవద్దు నాకోసమైనా' గట్టిగాఅరచి చెప్పాలని వుంది కానీ మాట పెగల్లేదు.

"యేమి చదువుకుందో అడిగితే జవాబు చెప్పవేం?" అన్నయ్య ప్రశ్న

"స్కూల్ ఫైనల్‌తో ఆపేసింది" అన్నాను ఎలాగో.

"చూడ్డానికి చాలా బాగుంది."

నాకు వళ్ళు మండింది. ఆ బాగానే వుంది. చూసిన ఆడాళ్లందరూ బాగానే వుంటారు. యిందాకటి నుండి తనేది జరగకూడదనుకుందో అది జరగబోతుంది. అన్నయ్య తప్పక సరోజను పెళ్లి చేసుకుంటాడు. నా మాట యెవరు వింటారు? నాకు మంచి వదిన కావాలి భగవాన్ నేనేం చెయ్యాలి? నా బాధను దాచుకోలేక యేడ్చేశాను. అన్నయ్య గాబరాపడ్డాడు.

"యేమైంది పారూ.... ఎందుకలా యేడుస్తున్నావు?"

"వద్దన్నయ్యా. నీవు సరోజను పెళ్లి చేసుకోకు. నాకు మంచి వదిన కావాలి. నీలాటి మనసుగల వదిన కావాలి. నాకు యే ఆదరణ కరువైందో ఆ ఆదరణ చూపే వదిన కావాలి. నీచెల్లి నడుగుతున్నా నామాట మన్నించవూ.... ప్లీజ్ అన్నయ్యా నామాట విను....!." ఇక మాటాడలేక పోయాను.

"పిచ్చిపిల్లా, యిందుకా నీవు యేడుస్తున్నది. నేను సరోజను పెళ్లి చేసుకుంటానని యెలా అనుకున్నావు పారూ. నేను యిదంతా అడిగింది నా కోసం గాదు. మధు కోసం. మధూకి సరోజ నచ్చింది. యేమైనా సరోజనే పెళ్లి చేసుకోవాలి అటూ.... అందుకని వాడు కనుక్కోమంటే వివరాలడిగా నంతే."

"ఎంత మంచి వాడ వన్నయ్యా" అన్నాను నేను ఆనందంతో. నిజానికి నాకు అన్నయ్య మంచి తన మేమిటో తెలీదు. ఒకవేళ మధు రాకపోయినట్టయితే కథ అడ్డం తిరిగేదేమో. అబ్బ యేమైతే నేం.... ప్రమాదం తప్పింది అనుకుంటూ నిద్దలోకి జారుకున్నాను. ●

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

పూర్తికోర్సుప్యాకెట్టు 28 మాత్రలువెల రు 11/
సగంకోర్సుప్యాకెట్టు 14మాత్రలువెల రు 6.50
వి. పి. పి. అదనము
ప్రతిచోటదొరకును




"దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

MFRS SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు: సిటీ ఫార్మ డిస్ట్రిబ్యూటర్సు, రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

శక్తివంతమైన ఫ్రెంచి ఔషధం తిరిగి లభ్యమౌతున్నది!




రక్తాన్ని శుద్ధిచేసి, బాధ కలిగించే వాటినుంచి కాపాడుతుంది. కాళ్ల పగుళ్లు, ఇంకా అనేక రకాలైన చర్మవ్యాధులు ఎగ్జిమా, మొటిమలు, చెమటకాయలు, పెచ్చు లేవడం, పుండ్లు మున్నగునవి చాలావరకు రక్తంలోని దోషంవల్లనే సంభవిస్తవి.
ఇలాంటి వ్యాధులు ఏదో పైపూతలు పూసినంత మాత్రాన తగ్గిపోగలవనుకుంటే చాలా సందర్భాలలో అలా జరగదు. ఒకవేళ పూతలకు తగ్గినట్టు తగ్గినా, వెంటనే మళ్లీ అవి వస్తూ వుంటవి. అందుచేతనే కొంతమంది ఏటేటా ఎగ్జిమా, చెమటకాయలు, మొటిమలు, కాళ్లపగుళ్లు, పుండ్లు మున్నగువాటితో బాధపడుతూ వుంటారు. ఇలాంటి వ్యాధులన్నింటికి అసలు కారణం రక్తదోషమే.
రిచెలెట్స్ బ్లడ్‌ప్యూరిఫైయర్ సేవిస్తే అది ఎంత చక్కగా పనిచేయగలదో మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది శరీరం అడుగున వుండే గ్రంధు లన్నింటినీ పరిశుభ్రం చేయడమేగాక, మీ రక్తం అత్యంత పరిశుభ్రమౌతుంది. శరీరంపైనవుండే మచ్చలు, ఇతరత్రమైనవన్నీ కూడా అదృశ్యమైపోయి మీ శరీరం తిరిగి ఆరోగ్యవంతమైన కాంతులీనుతూ వుంటుంది.
రిచెలెట్స్ లాక్సటీవ్‌ను, గ్లాస్ ఆయింట్‌మెంటునుకూడా వాడండి. కెమిస్టులందరివద్ద, స్టోర్‌లలోను కలవు. వివరాలు తెలిపే కరపత్రాన్ని అడిగి తీసికోండి.

రిచెలెట్స్
బ్లడ్ ప్యూరిఫైయర్

ఇండియా అంతటా ఏజెంట్లు కావాలి. ఈ విలాసానికి వ్రాయండి:
ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్
మహేశ్వరీ జనరల్ స్టోర్స్
19/35, పెద్దబజారు, కోయంబత్తూరు-1.
EP MG-1